ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 14-7-2025 సమయం.13.10 గంటలు

**ముఖ్యాంశాలు**

1. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.
2. కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మడంలంలో ప్రారంభించనున్నారు.
3. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చకుండా రైతులను, విద్యార్థులను మోసగిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ . రామచంద్రరావు అన్నారు.
4. రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసి సమృద్ధిగా పాడి పంటలు పండుతాయని ఉజ్జయిని మహాకాళి ఉత్సవాల్లో భాగంగా మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు.
5. తెలంగాణలో ఈ రోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.

----------------------------

**పాలేరు ప్రాజెక్టు – ఉప ముఖ్యమంత్రి**

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఉప ముఖ్యమంత్రి ఈ రోజు ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేశారు. రిజర్వాయర్

పరిధిలోని రెండున్నర లక్షల ఎకరాలకు ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందుతుందని ఉప ముఖ్యమంత్రి తెలియజేశారు. తెలంగాణలో వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సాగు నీటి రంగం పట్ల అవలంభించిన విధానాల వల్ల కృష్ణా, గోదావరి నది జలాల సమస్య ఉత్పన్నం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు కట్టుబడి ప్రభుత్వం ఈ విషయంలో వ్యూహాత్మక కార్యాచరణతో ముందుకు సాగుతోందని వెల్లడించారు.

**----------- బైట్ ఉప ముఖ్యమంత్రి -----------**

**పీటీసీ/ఖమ్మం**

------------------------

**NEW RATION CARDS**

కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం ప్రారంభించనున్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజక వర్గం తిరుమలగిరి బహిరంగ సభలో 11 మందికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా కార్డును అందచేయడంతో కొత్త కార్డుల పంపిణీ ప్రారంభమవుతుందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 3.58 లక్షల కార్డులను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. తిరుమలగిరి బహిరంగ సభలో సుమారు 80 వేల మంది పాల్గొంటారని తెలిపారు. కొత్తగా రేషన్‌కార్డు పొందిన లబ్ధిదారులు వెంటనే సన్నబియ్యం తీసుకోవచ్చని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహన్ అన్నారు. కార్డు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని. ఇది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు.

**(PTC NALGONDA)**

**-----------------------------**

**KTR TWEET**

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కరవుకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కే.టీ. రామారావు అన్నారు. వ్యవసాయానికి నీళ్లు పారించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం

రైతులను ఇబ్బంది పెడుతుందని ఆరోపించారు. ఈ మేరకు సామాజిక వేదికలో ట్వీట్ చేశారు. కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు. గత దశాబ్ద బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయాన్ని పండగ చేస్తే ..ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తిరిగి దండగ చేశారని పేర్కొన్నారు.

**(DESK)**

------------------------

**RAJANNA SIRCILLA**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తమ జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన రాపెల్లి వెంకటేష్ తెలిపారు. ఆకాశవాణి ప్రతినిధి తో ఆయన మాట్లాడుతూ...తమ కుటుంబంలోని నలుగురు సభ్యులకు ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద ఒకొక్కరికి నెలకు ఐదు కిలోల చొప్పున 20 కిలోల బియ్యం ఉచితంగా అందుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.

**---------- బైట్... రాపెల్లి వెంకటేశ్ ----------**

**(PTC)**

------------------------

**YADADRI BHUVANAGIRI**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తూఫ్రాన్‌పేటలోని జ్యోతిబాఫులే హాస్టల్‌లో బీసీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని నాలుగో అంతస్తు పైనుంచి దూకి బలవన్మరణానికి పాల్పడింది. మహబూబ్‌నగర్‌కు చెందిన ఆమెను నిన్ననే హాస్టల్‌లో చేర్పించారు. హాస్టల్లో ఉండటం ఇష్టం లేక ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

**(PTC)**

-----------------------------

**BJP NRR**

రాష్ట్రంలోని కాంగ్రెస్  ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చకుండా  రైతులను, విద్యార్థులను మోసగిస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. నల్లగొండ జిల్లా పర్యటనలో భాగంగా ఆయన చౌటుప్పల్ లో  పార్టీ శ్రేణులను ఉద్దేసించి ప్రసంగించారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యావ్యవస్థ భ్రష్టుపట్టిందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతితో పాటు పాలనా వైఫల్యంతో రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా మారుస్తోందన్నారు.

**------- బైట్ – రామచంద్రరావు  ---------**

**(DESK)**

------------------------------

**SWARNALATHA BHAVISHYA VANI**

సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాల ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన ‘రంగం’ కార్యక్రమాన్ని ఈ ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. రాబోయే రోజుల్లో విపత్తులు, అగ్నిప్రమాదాలు  సంభవిస్తాయని తెలిపారు. వర్షాలు కురుస్తాయని, పాడి పంటలు సమృద్ధిగా పండుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ,రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

**(DESK)**

----------------------------

**SAROJADEVI**

ప్రముఖ నటి బి. సరోజాదేవి  వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఈరోజు ఉదయం బెంగళూరు లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె వయస్సు 87 సంవత్సరాలు. సరోజాదేవి తెలుగులో ఇంటికి దీపం ఇల్లాలు, మంచి చెడు, దాగుడు మూతలు వంటి హిట్ సినిమాల్లో నటించి అభిమానులను సొంతం చేసుకున్నారు.

తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో కలిపి 200 లకు పైగా సినిమాల్లో సరోజాదేవి నటించారు.

**---------- బైట్ సరోజా దేవి ----------**

**(DESK)**

---------------------

**TS RAINS**

తెలంగాణలో ఈ రోజు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. పలు జిల్లాల్లో 2-3 రోజుల పాటు అక్కడక్కడ తేలిక పాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్ సహా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

**(DESK)**

-----------------------

**SIRICILLA**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇసుక, మట్టిని అక్రమంగా రవాణా చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ రూరల్ మండలంలోని కొడి ముంజ అనుపురం గ్రామ పరిసరాల్లో అక్రమ రవాణా చేస్తున్న వాహనాలను, యంత్రాలను వేములవాడ ఇంచార్జి ఆర్డిఓ రాధాబాయి సీజ్ చేశారని చెప్పారు. మట్టి, ఇసుక అక్రమ రవాణా పై గట్టి నిఘా ఏర్పాటు చేశామని, అక్రమాలకు పాల్పడే వారిపై పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**(PTC)**

-----------------------

**టెస్ట్ మ్యాచ్లో**

అండర్సన్ టెన్డూల్కర్ ట్రోఫీ కోసం లండన్ లోని లార్డ్స్ మైదానంలో జరుగుతున్న మూడవ టెస్ట్ మ్యాచ్లో ఇంగ్లాండ్ పై విజయం సాధించేందుకు ఈరోజు చివరి రోజున భారత్ కు 135 పరుగులు అవసరం. 193 పరుగుల విజయ లక్ష్యాన్ని చేదించే ప్రయత్నంలో నిన్న ఆట ముగిసే సమయానికి భారత్ నాలుగు వికెట్ల నష్టానికి 58 పరుగులు చేసింది. కే ఎల్ రాహుల్ 33 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నారు. అంతకుముందు ఇంగ్లాండ్ 192 పరుగులకు ఆల్ అవుట్ అయింది.. ఐదు మ్యాచ్ల ఈ సిరీస్లో చేరో మ్యాచ్లో విజయం సాధించి రెండు చెట్లు సమంగా ఉన్నాయి.

**NSD**

-----------------------